సూర్య
www.suryaa.com
17 వ వసంతంలోకి
నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట
సోమవారం 22, ఏప్రిల్ 2024 పేజీలు - 8

### మూసీ ప్రక్షాళనకు

# రూ.50వేల కోట్లు మంజూరు చేస్తా

★ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
★ మూడు రంగుల కాంగ్రెస్ జెండాలతో భువనగిరి గడ్డ కాంగ్రెస్ అడ్డా
★ గత 10 సంవత్సరాలలో రాష్ట్రం అదోగతి పాలు
★ భువనగిరి గడ్డ పోరాటాలకు స్ఫూర్తి
★ తెలంగాణ రాష్ట్రం కోసం మంత్రి పదవినే త్యాగం చేసిన కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి
★ దొరగారి దోడ్లో దొరకు సారాలో సోడాపోసి రాజకీయాలలోకి రాలేదు : కోమటి రెడ్డి బ్రదర్స్





యాదాద్రిభువనగిరి సూర్యప్రతినిధిఃఎక్కడ చూసిన భువనగిరి పట్టణం అంతా కాంగ్రేస్ జెండాలతో రెపరెపలాడినది.సాయంకాలం 7.30గంటలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భువనగిరి కార్నర్ మీటింగ్‌కు వస్తారన్న ప్రజలు మాత్రం మద్యాహ్నం నుండే భువనగిరి పట్టణంలో కిటకిటలాడినారు.ఎటు చూసిన భువనగిరి పట్టణం జనసందోహంతో కళకళలాడినది.రేవంత్ రుడ్డి రాకతో ప్రజలు పెద్ద ఎత్తున్న హర్షతిరేకలతో స్వాగతం పలికినారు.ఈ కార్యక్రమమునకు కోమటిరెడ్డి బ్రదర్స్ నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి,మునుగొడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మరియు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య,భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్‌రెడ్డి తో పాటు పార్లముంట్ పరిదిలోని ఎమ్మెల్యేలు అందరు పాల్గోన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలాడుతు భువనగిరి పార్లమెంట్ కాంగ్రేస్ అభ్యర్ది చామల కిరణ్ కుమార్‌రెడ్డిని గెలిపించుకోవాలని కోరారు.సౌమ్యుడు,యువకుడు,విద్యావేత్త భువనగిరి పార్లమెంట్ పరిదిలోని సమస్యలను పరిష్కరించుకోవాలంటే,చామలను ఎంపిగా గెలిపించుకోవాలని అన్నారు.భువనగిరి గడ్డ పోరాటాలకు అడ్డ అని,తెలంగాణ కోసం మంత్రి పదవిని కూడ త్యాగం చేసిన గొప్ప నాయకుడు అని ,పేదలకు నిరంతరం సేవా కార్యక్రమములను నిర్వహించే నాయకుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అని తెల్పారు.భువనగిరి పార్లమెంట్ పరిదిలో అబివృద్ది జరగాలంటే అందరు కలసి కట్టుగా చామలను గెలిపించుకోవాలని ,అప్పుడే కేంద్రం నుండి నిధులు వస్తాయని తెల్పారు.రక్తాన్ని చెమటగా మార్చి,భుజాలు కాయలు కాసేలా మూడు రంగుల జెండాను మోసి మిగతా 3లో

# హనుమాన్ జయంతి ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి



### జిల్లా ఎస్పీ చందనా దీప్తి

నల్గొండ జిల్లా బ్యూరో

ఈ నెల 23న హనుమాన్ జయంతి సందర్భంగా శోభాయాత్రలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ ఆదివారం ఒక ప్రకటణ లో తెలిపారు. హనుమాన్ శోభాయాత్రలో ప్రజలకు ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా నిర్దేశించిన మార్గం ద్వారా సమయపాలన పాటిస్తూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహించాలని అన్నారు. శోభా యాత్ర నిర్వహించే సమయంలో ఇతర మతాల వారి మనోభావాలను కించపరిచే విధంగా నినాదాలు చేయరాదని మత సామరస్యంతో సోదరభావంతో ర్యాలీ నిర్వహించుకోవాలని అన్నారు. సామాజిక మాద్యమాలలో అభ్యంతరకరమైన పోస్టులు తప్పుడు ప్రచారాలను పోస్ట్ చేస్తూ వివాదాలకు దారితీసే విధంగా పోస్టు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శోభాయాత్ర నిర్వాహకులు భాధ్యతగా శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తూ పోలీసు వారి సూచనలు పాటిస్తూ సహకరించాలని అన్నారు.

# మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ముందస్తు అనుమతి తీసుకోవాలి

### ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ దాసరి హరిచందన




నల్గొండ జిల్లా బ్యూరో

సోషల్ మీడియాలో రాజకీయ ప్రకటనల ప్రచారం కోసం ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ ముందస్తు అనుమతిని తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన ఒక ప్రటకణలో తెలిపారు. సోషల్ మీడియాతో పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, స్థానిక కేబుల్ ఛానల్లు, ఎఫ్ ఎం రేడియా, ఇతర ఆన్లైన్, బల్క్ ఎస్ఎంఎస్‌లు, వీడి యో మెసేజ్‌లు, సినిమా థియేటర్లలో అడ్వర్టైజ్‌మెంట్లకు, అలాగే కరపత్రాల ముద్రణకు కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు తప్పనిసరిగా ఎంసీఎంసీ ముందస్తు అనుమతి తీసుకోవాలని తెలిపారు. సోషల్ మీడియాలో ప్రకటణల ప్రసారం కోసం అభ్యర్థులు 24 గంటల ముందు ఎంసీఎంసీ కి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.





# రాబోయే రోజుల్లో మునుగోడును మున్సిపాలిటీని చేస్తా

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి
- మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ తన అనుచరులతో కాంగ్రెస్ పార్టీలో చేరిక
- కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న చేరికలు పర్వం
- అందరూ సమన్వయంతో పని చేయాలి

మునుగోడు, మేజర్‌న్యూస్ : రాబోయే రోజుల్లో మునుగోడును మున్సిపాలిటీని చేస్తానని మునుగోడు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని తన వ్యక్తి గత క్యాంప్ కార్యాలయంలో మునుగోడు ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ తన అనుచరులతో ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఎంపీపీ కర్నాటి స్వామీ యాదవ్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో పార్టీ కోసం పని చేసిన తగిన గుర్తింపు ఇవ్వలేదని అవేదన వ్యక్తం చేశారు.అభివృద్ధి సంక్షేమ పథకాల విషయంలో ఎన్నో పనులు చేశానన్నారు.కాంగ్రెస్ పార్టీ తోనే ప్రతి ఒక్కరికీ న్యాయం జరుగుతుందని తెలిపారు.మునుగోడు అభివృద్ధి చెందాలంటే రాబోయే పార్లమెంట్ ఎన్నికలో భువనగిరి ఎంపీ అభ్యర్థి చామలా కిరణ్ కుమార్ రెడ్డి నీ అత్యధిక మెజారిటీతో గెలిపించుకొవాలన్నారు.ఎంపీ అభ్యర్థి గెలుపుతో రాబోయే మంత్రి వర్గ విస్తరణలో ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డినీ అవకాశం వస్తుందని ఆకాంక్షించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,గుర్రం కృష్ణ, ఎండీ వాజిద్, కొమ్ము కృష్ణయ్య తది తరులు చేరినారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి పున్న కైలాష్ నేత, డిసిసిబి డైరెక్టర్ కుంభం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మాజీ జిల్లా కార్యదర్శి వేమిరెడ్డి జితేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు భీమనపల్లి సైదులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు బూడిద లింగయ్య యాదవ్, తాటికొండ సైదులు, జిల్లా నాయకులు బోల్లం వెంకన్న యాదవ్,జాల వెంకటేశ్వర్లు,జక్కలి శ్రీను యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# పథకాలతో ఓట్లు అడగాలి



మోత్కూర్ మేజర్ న్యూస్ః ప్రధాని నరేంద్ర మోడీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలను మహిళలు ప్రతి ఇంటికి చే ర్చి బిజెపి పార్టీకి ఓట్లు అడగాలని బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి గొల్లపూడి విజయలక్ష్మి కోరారు. ఆదివారం మోత్కూర్‌లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలపై పూర్తిస్థాయిలో అవగాహన ఉండాలని, పీఎం విశ్వకర్మ యోజన పథకాన్ని విరివిగా ప్రచారం చేయాలని అన్నారు. బిజెపి భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్‌బూర నర్సయ్య గౌడ్ గెలుపుకోసం కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు మాధవి, చాడ మంజుల, మండల అధ్యక్షురాలు యేషబోయిన రమణ, బిజెపి మండల అధ్యక్షులు పొచం సోమయ్య, మహిళా నాయకురాలు మధు సోమేశ్వరి, మధు సునీత, కొణతం జ్యోతి, లక్ష్మి పాల్గొన్నారు.

# చామల నామినేషన్‌కు తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు



మోత్కూర్ మేజర్ న్యూస్ః కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నామినేషన్ కార్యక్రమానికి ప్రజా పాలకుడు సీఎం రేవంత్ రెడ్డి హాజరవుతున్న భువనగిరి బహిరంగ సభకు ఆదివారం మోత్కూర్ మున్సిపాలిటీతో పాటు మండలం నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివెళ్లారు. పార్టీ జెండాలు చేతపట్టి నినాదాలు చేస్తూ వివిధ వాహనాలలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకుడు పైళ్ల సోమిరెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు, మున్సిపల్ వూస్ చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, కారుపోతుల వెంకట్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, బద్దం నాగార్జున రెడ్డి పాల్గొన్నారు.

# మూసీ ప్రక్షాళనకు రూ॥50వేల కోట్లు మంజూరు చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

రాజకీయాలలోకి వచ్చారని అన్నారు.నాతోపాటు కాంగ్రెస్ పార్టీలో ముఖ్యమంత్రి పదవి ఉన్నది అంటే అది కేవలం కొమటిరెడ్డికే ఉన్నదని అన్నారు.కమ్యూనిస్టులు తమకు పూర్తి మద్దతు తెల్పారని,ఇక బిజెపిని,బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్ట వచ్చునని తెల్పారు.ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణ నేడు అప్పుల రాష్ట్రంగా మార్చారని తెల్పారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 30వేల ఉద్యోగాలు ఇచ్చామని తెల్పారు.ఇచ్చిన “ఆరు గ్యారంటి”పథకాలను అమలు చేస్తున్నామని తెల్పారు.ఆగస్టు 15 వ తేది కల్లా రూ॥2లక్షల రైతు రుణమాఫీ చేస్తామని తెల్పారుజపేదలకు ఇందిర్మ ఇండ్లు ఇస్తామని తెల్పారు.రాష్ట్ర అవతరణ తప్ప బిజెపికి తెలంగాణ అబివృద్ధి అవసరం లేదని అన్నారు.రాజగోపాల్,కోమటిరెడ్డి భువనగిరికి డబుల్ ఇంజన్‌లాంటి వారని తెల్పారు.చామల కిరణ్‌ను గెలిపిస్తే భువనగిరి త్రిబుల్ ఇంజన్ అని అన్నారు.యాదాద్రిని యాదగిరిగుట్టగా మారుస్తానని తెల్పారు.వచ్చే పంటకు రూ॥500బోనస్ ఇస్తామని తెల్పారు.ఈ కార్నర్ మీటింగ్‌లో జిల్లా అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి,భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి అంజనేయులు,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బర్రె నరేష్,భువనగిరి అసేంబ్లీ అధ్యక్షులు అవైసి,అయా మండలాల అధ్యక్షులు,ప్రజా ప్రతినిధులు,భువనగిరి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కూర వెంకటేష్ తదితరులు పాల్గోన్నారు.

# ధ్వజస్తంభ ప్రతిష్టాపనకు విశేష రీతిలో హాజరైన భక్తజనం

## ప్రాణ ప్రతిష్ట అనంతరం
## దర్శనమిచ్చిన కోదండరాముడు
## శాంతి కళ్యాణం నిర్వహిస్తున్న దృశ్యం
## కన్నుల పండువగా కోదండ రామాలయ, ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం
## దివ్య మంగళ రూపాలను దర్శించి పులకరించిన భక్తులు
## వేలాదిగా హాజరైన భక్తజనం







నేరేడుచర్ల మేజర్ న్యూస్ః నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా నిర్మించిన కోదండ రామాలయం, దేవతామూర్తుల విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్టాపన మహోత్సవాలు ఆదివారం అంగరంగ వైభవంగా కన్నుల పండువగా జరిగాయి. దేవతా మూర్తుల విగ్రహాల ప్రాఫ ప్రతిష్ట అనంతరం దివ్య మంగళరూపాలలో దర్శనమిచ్చిన కోదండ రాముడు, సీతా సమేత లక్ష్మణ, ఆంజనేయస్వామి వారలను దర్శించుకుని భక్తులు తన్మయత్వం పొందారు. వేద పండితులు ఉప్పల ఫణీంద్ర శర్మ, నెమ్మాని వెంకరమణమూర్తిల నేతృత్వంలో ఉదయం 7:30 కి గణపతి పూజ, పుణ్యాహవాచనం, గర్తన్యాసం, అనంతరం నిర్ణయించిన సుముహూర్తానికికే 10:52 నిమిషాలకి యంత్రస్థాపన విగ్రహాల ప్రాణప్రతిష్ట అత్యంత భక్తి శ్రద్దలతో సాంప్రదాయబద్దంగా నిర్వహించారు. తదనంతరం భారీ క్రేన్ల సహాయంతో రాతి శిల ధ్వజస్తంభాన్ని నిలబెట్టారు. హాజరైన భక్తులందరూ రాగి, ముత్యం, పగడం, నవధాన్యాలు తదితర పూజా ద్రవ్యాలు ధ్వజస్తంభం నెలకొల్పిన స్థలంలో వేసి కొబ్బరికాయలు కొట్టి పూజలు నిర్వహించారు. అష్టబలి, కుంభ బలి అనంతరం స్వామివారల ఉత్సవ విగ్రహాలకు శాంతి కళ్యాణం జరిపించారు. పట్టణ ప్రజలతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు బంధుమిత్రులు, పెద్ద ఎత్తున హాజరు కాగా దాతల సహకారంతో 15 వేల మందికి మహా అన్నదానం చేశారు.

# జీఎస్‌టీ

నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ ః జీఎస్‌టీ అమలుతో పేదలకు లాభం జరుగుతుందని చెప్పిన మోడీ అమెరికాలో 20 టాప్ కంపెనీల సీఈఓల సమావేశంలో వస్తుసేవల పన్ను సంస్కరణలు చేశామనీ, భారత పన్నుల విధానం అమెరికా బిజినెస్ పాఠశాలల్లో పాఠ్యాంశంగా చేర్చవచ్చునని ప్రచారం చేస్తున్నారు. మనదేశ భక్తులు బడుగుల నెత్తిమీద చెయ్యిపెట్టి బడా కార్పొరేట్ సంస్థలకు స్వాగతం పలుకుతున్నారు. మోడీ ద్వంద్వ నీతి బట్టబయలైంది.

కేంద్ర ప్రభుత్వం వస్తుసేవల పన్ను ప్రారంభాన్ని ఒక పెద్ద ఘనకార్యంగా భావిస్తోంది. కేంద్ర పన్నుల విధానానికి వ్యతిరేకంగా వస్త్ర వ్యాపారులు బంద్ పాటించారు. వివిధ రకాల నిరసనలు తెలుపుతున్నారు. వస్త్ర పరిశ్రమలో వెయ్యి రూపాయలు విలువగల వస్త్రాలు కొంటే ఒక పన్ను విధానం, దాటితే మరొక పన్ను విధించటం వల్ల పన్నులు భారంగా పరిణమించనున్నాయి. ముఖ్యంగా చేనేత వస్త్రాల ఉత్పత్తి ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి జీఎస్‌టీ భారంతో చేనేతరంగం మరింత రక్షణ లేకుండాపోయే ప్రమాదం ఉంది. బీడీ పరిశ్రమ దివాళా తీసి లక్షలాదిమంది బీడీ కార్మికులు ఉపాధిలేక రోడ్డున పడతారు. పాత పన్నుల విధానంలో 18శాతం పన్ను చెల్లిస్తున్నారు. ఇప్పుడు 28శాతానికి పెరగడం వలన అమ్మకాలు పడిపోతాయి. పరిశ్రమలు మూతపడతాయి. కాబట్టి బీడీ పరిశ్రమను జీఎస్‌టీ నుండి మినహాయించాలనే కోరిక సమంజసమైనదే. ఒకప్పుడు పాలకులు చిన్న పరిశ్రమలను పెద్ద పరిశ్రమల పోటీ నుండి కాపాడేందుకు ప్రత్యేకమైన పన్ను రాయితీలు ఇచ్చేవారు. ఇప్పుడు టర్నోవర్‌ను నామమాత్రంగా పెంచి పన్ను భారాల నుండి మినహాయింపు లేకుండా చేశారు. పన్నుల భారం, కార్పొరేట్ సంస్థల పోటీ తట్టుకోలేక పరిశ్రమలు మూతపడతాయని ఆర్థిక నివుణులు చెబుతున్నారు. మరొకవైపు జీఎస్‌టీ అమలు వలన లక్షల ఉద్యోగాలు వస్తాయని ఊదరగొడుతున్నారు. పాలకులు నిరుద్యోగులను భ్రమలకు గురిచేస్తున్నారు. దేశంలో ఇప్పటికి 60శాతం మందికి పైగా వ్యవసాయం మీద ఆధారపడి పనిచేస్తున్నారు. ఈ రంగం అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. పంటలకు గిట్టుబాటు ధరలు రాక అన్నదాతలు అప్పులపాలై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.

**PUBLIC NOTICE**

The general public are hereby informed that I, Smt. Palwai @ Palavai Ramadevi, W/o. Late Palwai @ Palavai Thirupathi Reddy @ Thirupataiah who is resident of Nemila @ Nemla Village, Rajapet Mandal, Yadadri-Bhongir District, had lost my two original registered Sale deeds bearing document Nos. 4228/1997 dated 30.09.1997 and 4567/2000 dated 05.06.2000 on the file of the Sub-Registrar, Uppal, Hyderabad pertaining to our Property i.e., Plot No.103 admeasuring 266.66Sq. Yards., or 222 Sq.Meters in Sy.No.86, situated at Boduppal Village and Gram Panchayat, Medipally Mandal (Erstwhile Ghatkesar Mandal), Medchal-Malkajgiri District bounded by: North: Plot. No. 104; South: Plot No.102; East: Plot No.84 and West: 25' wide road; on 15.02.2024 while I was travelling on a bus from Uppal to Nemila @ Nemala village, Rajapet Mandal, Yadadri-Bhuvanagir District.Therefore, I noticed the same soon after I stepped down from the bus, but they were to be filed in a O.P., in a court of law seeking for the relief of appointment of Guardian of my minor daughter viz., Palwai @ Palavai Bhargavi, but I could not trace out the said documents in spite of my best efforts. Therefore, the general Public are hereby requested to handover the above said documents to me if any one of you finds the same and in that event the said person is rewarded accordingly.

**(Palwai @ Palavai Ramadevi)**
W/o late Palvai @ Palwai Thirupathaiah @ Thirupathi
R/o. H.No.1-26, Nemla @ Namila, Village,Rajapet Mandal, Yadadri-Bhongir District.
Cell No.9704610281.

సూర్య

22-04-2024 సోమవారం

# కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు ఖాయం

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్



చివ్వెంల, మేజర్‌న్యూస్ ః నల్లగొండ పార్లమెంట్ కాంగ్రెస్‌పార్టీ అభ్యర్ధి రఘువీర్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవబోతున్నాడని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ చైర్మన్ అమరారపు శ్రీనివాస్ అన్నారు. ఆదివారం మండల కేంద్రం లోని మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని సీనియర్ నాయకుడు సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా పార్టీ కోసం పనిచేస్తూ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటూ ప్రతి ఒక్కరిని ఆదుకున్నాడని, తమ కష్టాన్ని గుర్తించి తన కుమారుడికి రఘువీర్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఎంపీ టికెట్ ఇచ్చిందని అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకొని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలందరూ ఐకమత్యంతో పనిచేసి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కంకణ బద్దులై ఉన్నారని పేర్కొన్నారు. రఘువీర్ రెడ్డి గెలుపుతో పాటు అము కేంద్రంలో కూడా కాంగ్రెస్ పార్టీ వచ్చి రాహుల్ గాంధీ కచ్చితంగా ప్రధానమంత్రి అవుతారని ఆశాభావం వ్యక్తం చేశారు.

# నూతన వధూవరులను ఆశ్వీర్వదించిన ఓబీసీ చైర్మన్ రామచంద్రరావు



మేళ్లచెరువు మేజర్ న్యూస్ః మేళ్లచెరువు మండలంకు చెందిన భోగాల శ్రీనివాస్ రెడ్డి కుమారుడి వివాహం హుజూర్‌నగర్‌లోని గడ్డిరెడ్డి ఫంక్షన్ హాల్‌లో జరిగింది. ఈ వివాహానికి సూర్యాపేట జిల్లా ఓబీసీ చైర్మన్ శెట్టి రామచంద్రరావు, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ముడెం రామలింగారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి ముడెం శ్రీనివాసరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ మలిరెడ్డి దామోదర్‌రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని, మనో ధైర్యాన్ని కలిగించాలి



## మండల వైద్యాధికారి ఆశ్రిత

నూతనకల్, మేజర్‌న్యూస్ : విద్యార్థులలో ఆత్మ విశ్వాసాన్ని కలిగించాలని, వారికి కావలసినంత మనోధైర్యాన్ని అందించాలని మండల వైద్యాధికారి ఆశ్రిత విద్యార్థుల తల్లిదండ్రులను ఒక ప్రకటనలో కోరారు. ఈనెల 24న ఇంటర్మీడియట్ విద్యార్థుల రిజల్ట్స్ వస్తున్నందున ఇంటర్ పరీక్షలు రాసిన విద్యార్థులలో ఎవరైనా పాస్ అవుతామా, ఫెయిల్ అవుతామా అనే సందిగ్ధంలో ఉన్నట్లయితే అలాంటి వారిని గమనించి వారికి తగినటువంటి సలహాలు సూచనలు ఇచ్చి వారి లో మనోధైర్యాన్ని నింపి ఎలాంటి ఆత్మహత్యలు చేసుకోకుండా కాపాడాలని అన్నారు. ఎవరి పైన అయినా అనుమానం వస్తే జాతీయ మానసిక ఆరోగ్య కార్యక్రమం వారు ఏర్పాటు చేసిన 14416 అనే టోల్ ఫ్రీ నెంబర్‌కు కాల్ చేసి తెలియ పరిచి నట్లయితే వారు ఆ విద్యార్థులకు తగిన సలహాలు సూచనలు ఇస్తారన్నారు. ఇలా చేసినట్లయితే విద్యార్థులను ఆత్మహత్యల నుండి కాపాడవచ్చని వారు పేర్కొన్నారు.

# బిజెపిలోకి చేరికలు





తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి వివిధ పార్టీలకు సంబంధించిన దాదాపు 100 మంది కార్యకర్తలు బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం బిజేపీ పార్టీలోకి చేరడం జరిగింది. కార్యక్రమంలో భువనగిరి బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్, సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జుట్టు కొండ సత్యనారాయణ, బిజెపి రాష్ట్ర నాయకులు సంకినేని రవీందర్రావు తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని బికుమళ్ళ,తాళ్ళ



సింగారం గ్రామాలలోని అధికార కాంగ్రెస్ పార్టీ, అధికారం కోల్పోయిన బిఆర్‌ఎస్ పార్టీ నుండి సుమారు150 మంది కార్యకర్తలు భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, తుంగతుర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు సమక్షంలో బిజెపిలో చేరారు. పార్టీలో చేరిన వారిని వారు పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ మోడీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో భారీగా చేరికలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి నియోజకవర్గ కన్వీనర్ కాపా రవికుమార్, సూర్యాపేట మున్సిపాలిటీ మాజీ చైర్మన్ జుట్టుకొండ సత్యనారాయణ, సలిగంటి వీరేంద్ర, అభిద్,మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, ప్రధాన కార్యదర్శి బోల్క కుమార్, మాచి రెడ్డి మధుసూదన్ రెడ్డి, జక్కుల ఉప్పలయ్య, మాతంగి వెంకన్న, మారగాని ముత్తయ్య, కప్పల హనుమంతు గౌడ్, వెంకట మల్లు, సత్తయ్య,దేవిరెడ్డి సత్తిరెడ్డి, భక్తిని లింగయ్య, ఇమ్మారెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి అమృత రెడ్డి, శ్రీరాములు, వీరన్న, హర్షవర్ధన్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్‌ఎస్ పార్టీని వీడిన వారితో

# పార్టీకి ఏలాంటి నష్టం లేదు

### బిఆర్‌ఎస్ మునుగోడు మండల ప్రధాన పార్టీ కార్యదర్శి ప్రజా ఉద్యమ నాయకులు పగిళ్ల సతీష్

మునుగోడు, మేజర్‌న్యూస్ : బిఆర్‌ఎస్ పార్టీని వీడిన వారితో ఏలాంటి నష్టం లేదని బిఆర్‌ఎస్ మునుగోడు మండల ప్రధాన పార్టీ కార్యదర్శి ప్రజా ఉద్యమ నాయకులు



పగిళ్ల సతీష్ అన్నారు.ఆదివారం కొంత మంది బిఆర్‌ఎస్ నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడు తూ మునుగోడు మండలంలో బిఆర్‌ఎస్ పార్టీ నుండి వెళ్లిపోయిన వారు మధ్యలో వచ్చి మధ్యలో వెళ్ళిపోయే వారేనని ఎద్దేవా చేశారు. నికార్సైన బిఆర్‌ఎస్ కార్యకర్త లు ఉద్యమ నాయకులు పార్టీలోనే పార్టీ జెండా కోసం పనిచేస్తునన్నారు. సొంత లాభాల కోసం వచ్చిన వాళ్ళు మాత్రమే వెళ్ళిపోతురాన్నారు. ప్రజల కోసం పార్టీ కోసం కష్టపడే కార్యకర్తలు నిస్వార్థంగా పార్టీలోనే ఉంటరన్నారు.కొంతమంది పోయినంత మాత్రాన పార్టీకి ఎలాంటి ఇబ్బంది ఉండదు అన్నారు.కొంతమంది ఎక్కడ అధికారం ఉంటే అక్కడికి వెళ్ళిపోయే వాళ్ళు ఉన్నారు వారికి ప్రజలు ఓటు రూపంలో తగిన బుద్ధి చెబుతారన్నారు.ఎవరు ఏంటో అన్ని ప్రజలు గమనిస్తున్నార న్నారు మొదటి నుంచి ప్రతిపక్షంలో నుండి పోరాటాల నుంచి ప్రజల కోసమే పని చేసుకుంటూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేశామని పేర్కొన్నారు.ఎవరికైనా భయపడేది లేదన్నారు.భవిష్యత్తులో ఈ మునుగోడు గడ్డమీద గులాబీ జెండా ఎగిరేదేమో లక్ష్యంగా పని చేస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కందుల రాజు గౌడ్, కందుల లింగస్వామి గౌడ్, ఐతరాజు పర్వతం, ఐతగోని వెంకన్న,జాజుల వంశీకృష్ణ, బతుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే



హాలియా, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా హాలియా మండల పరిధిలోని రామడుగు గ్రామస్తుడు కాంగ్రెస్ కార్యకర్త అయిన వట్టి కోటి శ్రీనివాస్ పార్వతమ్మ .పెద్ద కుమారుడు హరీష్ సింధుజ .వివాహ మహోత్సవని కి ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శేఖర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి, రాజేందర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# మట్టిలో మెరిసిన మాణిక్యాలు

### రిషి గ్రేట్‌వే స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస చారి

అడవిదేవుపల్లి, మేజర్‌న్యూస్ ః నిన్న వెలువడిన రాష్ట్ర 5వ తరగతి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలలో నల్గొండ జిల్లా అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని స్థానిక రిషి గ్రేట్‌వే పాఠశాల విద్యార్థులు ప్రభంజనాన్ని సృష్టించారు. మండల కేంద్రంలోని మారుమూల గిరిజన తండాల, గ్రామీణ ప్రాంత పేద పిల్లలకు అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ఈ విద్యా సంవత్సరం రిషి గ్రేట్‌వే పాఠశాల స్థాపించడం జరిగిందన్నారు. స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఐదో తరగరి గురుకుల ప్రవేశ పరీక్ష ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించి ప్రవేశా లను రాష్ట్రంలోని వివిధ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు. ఉపాధ్యాయుల సమిష్టి కృషి విద్యార్థుల తల్లిదండ్రుల సహకారంతో సాధించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బ్రహ్మాచారి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసచారి, ఉపాధ్యా యులు వంగూరి శ్రీనివాస్, షేక్ అన్వర్, నాగ సైదులు, సునీత, రమణ, లిపికా, రుచిక, సునీత, మధుస్మిత వీఫ, అనిల్ కుమార్, లచ్చు నాయక్ పాల్గొన్నారు.



# ఆలయంలో విశేష పూజలు

## యాదాద్రిలో భక్తజన సందోహం





యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ఆదివారం సెలవు రోజు కావడంతోయాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయానికి భక్తులరద్దీ పెరిగింది. ఆలయ పరిసరాలన్ని భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దర్శనానికి క్యూలైన్లో భక్తులు బారులుతీరారు. ఆలయంలో మొక్కు కళ్యాణములోఅధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకుంటున్నారు. దీనితో స్వామి వారి ఉచిత ప్రవేశ దర్శనానికి దాదాపు 2 గంటలు, ప్రత్యేక దర్శనానికి దర్శనానికి దాదాపు గంట సమయం పడుతుంది. భక్తుల రద్దీ అధికంగా ఉండటంతో ప్రసాద విక్రయ శాల, సత్యనారాయణ స్వామి వ్రత మండపం,కొండక్రింద విష్ణుపుష్కరణి,కారు పార్కింగ్, బస్టాండ్‌లో భక్తుల సందడి నెలకొంది. కొండపై ఆలయఈవో భాస్కర్ రావు, ఆలయ అధికారులతో కలిసి ధర్మ దర్శనం క్యూలైన్ లో భక్తులకు కావలసిన వసతి సౌకర్యాలు, తదితర వాటిని పరిశీలించి భక్తులతో నేరుగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆదివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా. 44,63,708/-

# వడదెబ్బకు ఉపాధి కూలి మృతి

## సహాయం చేసిన యువకులు



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : వడదెబ్బ తగిలి మృతి చెందిన వ్యవసాయ కూలీ కుటుంబానికి యువత చేయూతనందించారు. నల్గొండ మండలం చందనపల్లి గ్రామానికి చెందిన గన్నేపాక కొండయ్య(48)కి వడ దెబ్బ తగిలి ఇటీవల మరణించాడు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వారి కుటుంబం రోజూ కూలీ చేస్తేనే పూట గడిచే పరిస్థితి ఉండడంతో ఇంటికి పెద్ద దిక్కును కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇది గమనించి వారి ఆర్థిక దీనస్థితి చూసి మానవతా దృక్పథంతో స్పందించి గ్రామ యువకులు డాక్టర్ రామాచారి, కాశిమల్ల విజయ్ ఆధ్యర్యంలో గ్రామ ప్రజాలందరి సహాయ సహకారాలతో రూ.26000 నగదు, 25 కేజీల బియ్యాన్ని మృతుని భార్య చిట్టెమ్మ, కుమారులు లవ, కుశలకు ఆదివారం అందించారు.

# 24న కాంగ్రెస్ నామినేషన్ కార్యక్రమం జయప్రదం చేయండి

## గుమ్మల మోహన్ రెడ్డి



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి నామినేషన్ సందర్భంగా ఈ నెల 24న నల్లగొండలో నిర్వహించే ర్యాలీని విజయవంతం చేయాలని నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డిలు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆదివారం నల్లగొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో నామినేషన్ సందర్భంగా నల్లగొండ నియోజకవర్గ పార్టీ ముఖ్యులతో నిర్వహించిన సన్నాక సమావేశంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నామినేషన్ సందర్భంగా ఈనెల 24న ఉదయం 10 గంటలకు నల్గొండ పట్టణంలోని రాజీవ్ గాంధీ విగ్రహం నుంచి క్లాక్ టవర్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిని గెలిపించుకున్న విధంగా పార్లమెంటు ఎన్నికల్లో రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని అన్నారు. ఈ నియోజకవర్గ నుంచి 70 వేలకు పైగా మెజార్టీ తీసుకువస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇచ్చిన హామీని మనమంతా నిలబెట్టుకోవాలన్నారు. ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి గెలుపు కోసం పాత, కొత్త అందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత ఇప్పటివరకు వివిధ శాఖల ద్వారా నల్గొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలో రూ. 800 కోట్ల పనులకు శంకుస్థాపనలు చేశాడని అన్నారు. అత్యధిక మెజార్టీ కోసం పార్టీ శ్రేణులంతా కష్టపడి పని చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో వచ్చిన ఓట్లను దృష్టిలో ఉంచుకొని స్థానిక సంస్థలలో పోటీ చేసే వారికి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. 24న జరిగే నామినేషన్ కార్యక్రమానికి మంత్రులు, మాజీ మంత్రులు, పార్టీ ముఖ్య నేతలంతా హాజరవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, జడ్పిటిసి వంగూరి లక్ష్మయ్య, ఎంపీపీ మనిమద్దే సుమన్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డుపల్లి లక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బిక్షం యాదవ్ పాల్గొని ప్రసంగించగా పలువురు కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, కాంగ్రెస్ మాజీ ప్రజా ప్రతినిధులు, ముఖ్య నాయకులు, యువజన కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పాల్గొన్నారు.

# అక్రిడేషన్ కమిటీ సభ్యులు జహంగీర్ జన్మదిన వేడుకలు

మోత్కూర్ మేజర్ న్యూస్ః యాదాద్రి భువనగిరి జిల్లా టియుడబ్ల్యూజే మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులు, సీనియర్ పాత్రికేయులు మోత్కూర్ సాక్షి విలేఖరి వెలిమినేటి జహంగీర్ జన్మదినం సందర్భంగా తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ శానుర్ వారి నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతున్ని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు చేవూరి అనిల్, సిరిపురం దశరథ, సురారపు నరేష్, దుర్గ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



# సిపిఎంను గెలిపిస్తే ఈ ప్రాంత సమగ్రాభివృద్ధికై కృషి చేస్తా

## – సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి యుండి.జహంగీర్





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాలకు సాగునీరు అందించాలని కోరుతూ పిల్లాయిపల్లి కాల్వ సాధన కోసం అనేక సమరశీల ఉద్యమాలు పోరాటాలు నిర్వహించి కాల్వను సాధించిన సిపిఎంకు ఓటు వేస్తే ఈ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధిలో ముందు పీఠాన ఉంచడానికి కృషి చేస్తానని సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి యుండి.జహంగీర్ అన్నారు. ఆదివారం భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని కనుముక్కల గ్రామంలో గ్రామ సిపిఎం శాఖ ఆధ్వర్యంలో సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి యుండి.జహంగీర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు, కళాకారులు ఘన స్వాగతం పలికి పూలదండలతో సత్కరించి ఇంటింటికి ప్రచారం చేస్తూ భారీ ప్రదర్శన నిర్వహించినారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ మాట్లాడుతూ భూదాన్ పోచంపల్లి మండలం అనేక భూమి కూలీ రైతాంగ పోరాటాలకు కీలకమైన ప్రాంతమని ఈ ప్రాంతా అభివృద్ధి కోసం సిపిఎం నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర ఉందని తెలియజేశారు. రైతాంగానికి గిట్టుబాటు ధర కావాలని కాలువలు పూర్తి కావాలని మద్దతు ఇవ్వాలని పండించిన ధాన్యాన్ని ఏ గ్రేడ్ కింద కొనుగోలు చేయాలని అనేక ఉద్యమాలు నిరంతరం నిర్వహిస్తున్న పరిస్థితి ఉన్నదని తెలియజేశారు. మరోపక్క చేనేత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం, వ్యవసాయ కూలీల ఉపాధి కోసం, ఈ ప్రాంతంలో పనిచేస్తున్న అసంఘటిత కార్మికుల కనీస వేతనాల కోసం అన్ని వర్గాల కార్మికుల హక్కుల కోసం సిపిఐ ఎం పార్టీ అనేక సమరశీల ఉద్యమాలు నిర్వహించి అన్ని వర్గాల ప్రజలను అక్కున చేర్చుకున్నదని తెలియజేశారు. మూసి విష కాలుష్యం అరికట్టి గోదావరి జలాలను ప్రత్యామ్నాయంగా అందించాలని పాదయాత్రలు చేసి ప్రభుత్వంతో పోరాడుతున్న పరిస్థితి ఉన్నదని అన్నారు. సిపిఎం అభ్యర్థిగా నన్ను గెలిపిస్తే ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహనతో పొల్యూషన్, కాలుష్యం నివారించడానికి, రైతాంగాన్ని అన్ని విధాల ఆదుకోవడానికి, చేనేత కార్మికులకు రక్షణ, ఉపాధి కల్పించడానికి ప్రత్యేకంగా కృషి చేస్తానని అందుకు ప్రజలందరూ సుత్తి కొడవల నక్షత్రం గుర్తుపైన ఓట్లు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం జూలూరు, పెద్దగూడెం గ్రామాలలో సాయంత్రం ప్రచారం నిర్వహించి రాత్రి ఫిలాయిపల్లి గ్రామంలో సభ నిర్వహిస్తున్నట్లు వారు తెలియజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ, జగదీష్, డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ , ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నర్సింహ, సిపిఎం మండల కార్యదర్శి పగిళ్ళ లింగారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కోట రామచంద్రారెడ్డి, ప్రసాదం విష్ణు, మంచాల మధు, శాఖ కార్యదర్శి నెలకండి జంగయ్య, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, నాయకులు బూరుగు బిక్షపతి, వాకిటి పద్మారెడ్డి, పురుషోత్తంరెడ్డి, జనార్దన్ రెడ్డి, పాండురంగా రెడ్డి, నెలకంటి నిర్మల, సుగుణమ్మ, జంగారెడ్డి, జనార్ధన్, సామల నర్సిరెడ్డి, ఆయిల్ రెడ్డి, కోట భూపాల్ రెడ్డి, పాపిరెడ్డి పోశయ్య, నరసింహ, సుజాత, ప్రకాష్ రెడ్డి ,అచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమగ్రాభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం

## - మత విద్వేషాలను రెచ్చగొట్టే వారికి తగిన బుద్ధి చెబుదాం : టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్




వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃభారత దేశ సమగ్రాభివృద్ధి కోసం పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉంద టి.పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్ తెలిపారు. తమ స్వార్ధం కోసం మత విద్వేషాలను రెచ్చగొట్టే వారికి తగిన బుద్ది చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. టి. పిసిసి ప్రచార కమిటి చైర్మన్ మధు యాష్కి గౌడ్, కాంగ్రెస్ పార్టీ మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డిలు ఆదివారం వనస్థలిపురం, బిఎన్‌రెడ్డినగర్, హయత్‌నగర్ ప్రాంతాల్లోని పలు చర్చిలను సందర్శించి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు. ఈ సందర్భంగా పాస్టర్లు వారిని దీవించి ఏసు ప్రభు ఆశీస్సులు వారిపై ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మధు యాష్కి గౌడ్ మాట్లాడుతూ దేశంలోని అన్ని వర్గాల ప్రజల మధ్య మత సామరస్యం, స్వేచ్ఛ, సమానత్వం కొనసాగించడమే కాంగ్రెస్ విధానమని, వాటిని రక్షించుకోవాలన్న ప్రధాన ఎజెండాతో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో న్యా య యాత్రను చేపట్టారన్నారు. దేశ సమగ్రత శాంతి, అభివృద్ధి కోసం రాహుల్‌గాంధీ తన పోరాటాన్ని కానసాగిస్తున్నారని పేర్కొన్నారు. మెజార్టీ వర్గాల ప్రజలు మైనార్టీ వర్గాలను కలుపుకొని ముందుకు వెళ్లడమే భారత దేవ జీవన విధానమన్నారు. మైనార్టీలపై అక్కడక్కడ దాడుల సంఘటనలు భాదాకరమని యాష్కి పేర్కొన్నారు. తమ స్వార్ధం కోసం మత విద్వేషాలను రెచ్చగొట్టే వారికి తగిన బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్ధి పట్నం సునీత మహేందర్‌రెడ్డిని అందరు ఆశీర్వదించి గెలిపించాలన్నారు. సునీత మహేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఎల్బీనగర్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఐదేళ్లు కష్టపడి పని చేస్తానని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ని కలిసి ప్రత్యేక నిదులు తీసుకొని వస్తానని పేర్కొన్నారు. తనను గెలిపించ ఐదేళ్లు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రోడ్డు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, టి పిసిసి ప్రతినిధులు జక్కిడి ప్రబాకర్‌రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్‌గౌడ్, టి పిసిసి క్యాంపెయిన్ కమిటి కో కన్వీనర్ ప్రకాష్‌గౌడ్, టి పిసిసి ప్రతినిధి గజ్జి భాస్కర్ యాదవ్, వనస్థలిపురం డివిజన్ అధ్యక్షుడు కుట్ల నర్సింహ్మాయాదవ్, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ అధ్యక్షుడు మకుటం సదాశివుడు, కిషోర్‌గౌడ్, మాజీ కార్పోరేటర్ ముద్దగౌని లక్ష్మీప్రసన్న, సురేందర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ షాలిని, నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు స్వర్ణమాధవి, నేలపాటి రామారావు, సుజాత, విద్యారెడ్డి, గుర్రం శ్యామ్‌చరణ్‌రెడ్డి, అల్లూరి పుల్లయ్య, కల్లెం నర్సింహ్మారెడ్డి, వినయ్‌పటేల్, కృష్ణయ్య, సుధీర్,న్యూటన్, అలెక్స్ పాల్గొన్నారు.

## 24న కరాటేలో గోపాల్ రెడ్డి వరల్డ్ రికార్డు ప్రదర్శన



అంబర్ పేట.మెజర్ న్యూస్‌ఆ కాడమీ ఆధ్వర్యం లో అకాడమీ డైరెక్టర్, కరాటే మాస్టర్ డాక్టర్ జి.ఎస్.గోపాల్ రెడ్డి కరాటేలో వరల్డ్ రికార్డ్ చేయనున్నారు. ఈనెల 24వ తేదీన బుధవారం ఉదయం 7గంట లకు కాచిగూడలోని అకాడమి ప్రాంగణంలో ఈ ప్రదర్శన నిర్వహించను న్నారు. వరల్డ్ రికార్డ్ కు సంబంధిం చిన పోస్టర్ ను ఆదివారం అకాడమీ లో ప్రముఖ సామాజికవేత్త సమీర్, ధీరన్ రానాలు ముఖ్యఅతిథులు పాల్గొని ఆవిష్కరించి, అభినందన లు తెలిపారు. ఈ సందర్భంగా అకా డమీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి మాట్లాడు తూ.. 24 కిక్ లతో 24 సెకన్లలో 24 నా పరాళ్లను బద్దలు కొట్టి రికార్డ్ సృ్షి ష్టించబోతున్నట్లు వివరించారు. ఈ రకమైన రికార్డును 24 ప్రపంచ రికా ర్డు సంస్థలతో మొదటి దిగా నమో దు చేయబడుతుందని తెలిపారు. ఈ ప్రదర్శన కార్యక్రమంలో 24మం ది వరల్డ్ రికార్డుల ప్రతినిధులు, ప లువురు ప్రముఖులు హాజరవను న్నట్లు ఆయన తెలిపారు. కార్యక్ర మంలో అకాడమీ సీనియర్ మాస్టర్లు నర్సింగ్ రావు, శ్యామ్ కుమార్ హా న్స, అమ్రుఎత రెడ్డి, మహేందర్, జాకీ ర్, యోగిని, షైనీ, శ్రీనయన్, ప్రణీత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి భగవద్గీత దిక్సూచిలా పనిచేస్తుంది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :దారితప్పి పోతున్న మానవ సమాజానికి భగవద్గీత దిక్సూచి అని అన్నమాచార్య భావన వాహిని వ్యవస్థాపకురాలు పద్మశ్రీ డాక్టర్ శోభరాజు అన్నారు. ఆదివారం మీహిరా సంస్థ ఆధ్వర్యంలో ఎల్ బి స్టేడియం ఫతే మైదాన్ క్లబ్ లో ప్రాజెక్టు భగవద్గీత కార్యక్రమాన్ని హైకోర్టు అడ్వకేట్ పీ జంగయ్య నాయుడు ,హరే కృష్ణ మూమెంట్ సభ్యులు నమ్రుతా దాస లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ... గీతను ఎర్ర వస్త్రం లో చుట్టి పూజాలు చేయడం కాదు.. దాన్ని ఆచరించి ,ఆకలింపు చేసుకుంటే జీవితం సార్ధకత అవుతుందన్నారు. న్యాయస్థానాల్లో చాలా మంది నేరస్తులు భగవత్ గీత పై ప్రమాణం చేసి.. అంతా నిజమే చెబుతామంటారు వారంతా నిజమే చెబితే న్యాయస్థానాల్లో ఇన్ని కేసులు ఉండవన్నారు. భగవత్ గీత ను ఆచరిస్తే, అదే మనలను భగవంతునికి దగ్గర చేస్తుందని వారు స్పష్టంచేశారు. సాఫ్ట్వేర్ ఉద్యోగురాలిగా పనిచేస్తూనే గీతా ప్రచారనికి శ్రీకారం చుట్టిన తనుజ ను వారు అభినందించారు. ఈ సందర్భంగా భగవత్ గీత శ్లోకాలను, వాటి తాత్ప ర్యాలతో కూడిన 1 నిమిషం నిడివి గల వీడియో లను సోషల్ మీడియా వేదిక గా వారు ఆవిష్కరించారు. యూట్యూబ్ ,ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ లలో ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉంటాయని చెప్పారు. ఈ ప్రాజెక్టు భగవద్గీతకు డాక్టర్ సి వి ఎస్ రామకృష్ణ వాయిస్ ఓవర్ అద్భుతంగా అందించినట్లు నిర్వాహకులు తెలిపారు

## ప్రాథమిక పాఠశాల స్నాతకోత్సవం



హైదరాబాద్ మేజర్ న్యూస్ : ప్రాథమిక పాఠశాల గ్రాడ్యుయేషన్ డే అనేది చిన్నారులు ఉన్నతంగా ఎదగడానికి పిల్లలలో ఆత్మవిశ్వాసం పెరగడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని దిల్ సుఖ్ నగర్ బ్రాంచి నారాయణ పాఠశాల లో ప్రాథమిక పాఠశాల గ్రాడ్యుయేషన్ డే ను ఘనంగా నిర్వహించారుఈ స్నాతకోత్సవంలో చిన్నారులకి సర్టిఫికెట్లు కూడా అందజేశారు ఈ కార్యక్రమంలో జి ఎం గోపాల్ రెడ్డి, ఏ జి ఎం హేమంబర్, ఆర్ ఐ రవిప్రసాద్ , ఆర్ ఏ పి మహేశ్వరి మేడమ్, కోఆర్డినేటర్ గాయత్రి మేడమ్, పాఠశాల ప్రిన్సిపల్ అనిల్ కుమార్ , వైస్ ప్రిన్సిపల్ సౌమ్య, ఏ ఓ కిరణ్ కుమారి పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఖైరతాబాద్ నియోజకవర్గంలోని వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షులు బి శ్రీనివాస్ యాదవ్ , డివిజన్ కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీని నియమించారు .కాగా కమిటీ సభ్యులందరికీ టిపిసిసి ప్రధాన కార్యదర్శి పి విజయ రెడ్డి (కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఖైరతాబాద్ నియోజకవర్గం ) చేతుల మీదుగా నియామక పత్రాలను ఖైరతాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా విజయా రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంటు ఎన్నికల్లో పార్టీ విజయం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అమే పిలువునిచ్చారు.

# 23న విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనం

## - పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయండి
## - బిజెపి విశ్వకర్మ కౌశిల్ రాష్ట్ర కో కన్వీనర్ కౌలె జగన్నాథం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃఈనెల 23 వ తేదీన నాగోల్‌లో జరిగనున్న విశ్వకర్మల ఆత్మీయ సమ్మేళనంను విజయవంతం చేయాలని బిజెపి విశ్వకర్మ కౌశిల్ రాష్ట్ర కో కన్వీనర్ కౌలె జగన్నాదం పిలుపునిచ్చారు. 23వ తేదీ మంగళవారం నాగోల్‌లోని శుభం గార్డెన్స్‌లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు జరుగనున్న ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మల్కాజ్‌గిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్ధి ఈటెల రాజేందర్, జాతీయ బిసి కమీషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారిలు హాజరు కానున్నారని ఈ సమావేశానికి ఎల్బీనగర్, ఉప్పల్ నియోపకవర్గాల విశ్వ బ్రాహ్మణులందరు తరలి రావాలిని ఈ సందర్భంగా కౌలె జగన్నాదం పేర్కొన్నారు.

# ఈటలకు మద్దతుగా ఎస్‌కెడినగర్‌లో మొద్దు లచ్చిరెడ్డి ఎన్నికల ప్రచారం



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి మల్కాజ్‌గిరి ఎంపి అభ్యర్ధి ఈటెల రాజేందర్ గెలుపును కాంక్షిస్తు బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి ఆదివారం ఎస్‌కెడినగర్‌లో ఇంటింటికి తిరిగి బిజెపిని గెలిపించాలని ఓటర్లను కోరారు. దేశాభివృద్ధి కోసం, దేశాన్ని అన్ని రంగాల్లో ముందుంచాలనే సంకల్పంతో ముందుకు సాగుతున్న ప్రధాని నరేంద్ర మోడీని మరోసారి ప్రధానిని చేయడం కోసం మల్కాజ్‌గిరిలో ఈటెల ను గెలిపించు కోవాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బిజపి సీనియర్ నాయకులు శ్రీధర్‌రావు, కాంతారావు పాల్గొన్నారు.

## ఘనంగా సామూహిక ఉపనయనాలు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : నిజాంపేట కామాక్షి బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని నిజాంపేట రోడ్డులోని వెంకటేశ్వర స్వామి దేవాలయంలో సామూహిక ఉపనయనాలను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హైదర్‌నగర్, నిజాంపేట, బాచుపల్లి, చందానగర్ పరిసర ప్రాంతాలకు చెందిన 15 మంది వటువులకు శాస్త్రక్తంగా వేద మంత్రాల నడుమ తంగిరాల దుర్గ చరణ్ నేతృఎత్వంలో వేద పండితులు ఈ క్రతువును నిర్వహించారు. అనంతరం ఘంటసాల సంగీతాలయం ఆద్వర్యంలో సంగీత విభావరి, నందికేశ నోము , సువాసీని నోములను భక్తి శ్రద్ధలతో జరిపారు. వటువులతో వేదపండితులు తొలి సంధ్యావందనాన్ని చేయించారు. అనంతరం వారిని వేద పండితులు, తల్లిదండ్రులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కామాక్షి బ్రాహ్మణ సంఘం నేతలు సుధాకర్ , శంకర్, నర్సింహారావు. కరుణాకర్ , లక్ష్మీనారాయణ, శ్రీనివాస్, రామారావు, పార్ధసారధి, భువనేశ్వరి, రమణ, కల్యాణీ , బాలపరమేశ్వరి, జయశ్రీ, కుమారి , సోమయాజులు, పీఆర్‌కే మూర్తి, రాంబాబు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.అనంతరం అన్న సంతర్పణ నిర్వహించారు.

# బంజారాహిల్స్‌లో సరోజ్ ఫ్యాబ్రిక్స్ ప్రారంభం







హైదరాబాద్ మేజర్ న్యూస్ : ముంబైలో పేరుగాంచిన సరోజ్ ఫ్యాబ్రిక్స్ ఇప్పుడు హైదరాబాద్ వాసుల కోసం నగరంలో అడుగు పెట్టింది. బంజారాహిల్స్ రోడ్ నెంబర్ 11 ఈ స్టోర్ ను శనివారం సినీనటి సోనియా సింగ్ ప్రారంభించారు. దక్షిణ భారతదేశంలో తన ఉనికిని విస్తరించిన ఈ ముంబై ఫేమస్ ఫాబ్రిక్ బ్రాండ్ సౌత్ ఇండియా మొత్తం తన డిజైనర్ మార్కెట్‌ను విస్తరించనుంది.

ముంబై, పూణే మరియు జైపూర్‌లోని వారి దుకాణాల నుండి భారతదేశం అంతటా మరియు విదేశాలలో. సరోజ్ ఫ్యాబ్రిక్స్ దేశవ్యాప్తంగా వివిధ పెద్ద ఫ్యాషన్ హౌస్‌లు, సెలబ్రిటీల ఫ్యాషన్ డిజైనర్లు, రన్‌వే షోలు మరియు ప్రతిష్టాత్మకమైన ఫ్యాషన్ వీక్‌లకు ఒక సొల్యూషన్ ఉంది. ఈ సందర్భంగా సినీనటి సోనియా సింగ్ మాట్లాడుతూ సరోజ్ ఫ్యాబ్రిక్స్ ప్రారంభోత్సవంలో భాగమైనందుకు చాలా సంతోషంగా ఉంది అని. ఇది కేవలం ఫాబ్రిక్ కాదని, ఇది మీ వాలెట్లలో సులభంగా ఉండే విలాసవంతమైన డిజైనర్ ఫ్యాబ్రిక్ అని. మీ అన్ని డిజైనర్ అవసరాలకు ఇది వన్-స్టాప్ సొల్యూషన్. స్టైలింగ్ నుండి డిజైనర్ ఫ్యాబ్రిక్స్, అన్‌స్టిచ్డ్ సూట్‌లు, దుపట్టాల వరకు అన్నీ ఇక్కడ కవర్ చేయబడ్డాయని అన్నారు. అలాగే సరోజ్ ఫ్యాబ్రిక్స్ డైరెక్టర్ అశోక్ మోడీ మాట్లాడుతూ. మేము 1976లో, సరోజ్ ఫ్యాబ్రిక్స్‌లో ఫ్యాషన్ అభిమానుల కోసం రిటైల్ ప్రపంచంలోకి ప్రవేశించి నేడు హైదరాబాద్‌కు అత్యుత్తమ ఫ్యాబ్రిక్స్ అనుభవాన్ని అందించడం పట్ల తాము సంతోషిస్తున్నామని. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన ఈ అతిపెద్ద ఫ్యాబ్రిక్స్ షోరూమ్ డిజైనర్లకు ఒక వరం అవుతుందని పెళ్లి మరియు రోజువారీ ఫ్యాషన్ ఫ్యాబ్రిక్‌ల కోసం ఈ స్టోర్ ను ప్రత్యేక రూపొందించామని దాదాపు 50 సంవత్సరాల నైపుణ్యంతో, సరోజ్ ఫ్యాబ్రిక్స్ ప్రజలకు అవసరమైన అన్ని శుభకార్యాలతో పాటు, ఫ్యాషన్ డిజైనర్లు, సినిమాలు, సీరియల్స్, ఎగుమతిదారులు, బోటిక్ యజమానులు, ఫ్యాషన్ పరిశ్రమకు అత్యుత్తమ నాణ్యత గల బట్టలను సరఫరా చేయడం ద్వారా నమ్మకాన్ని సంపాదించుకుందని స్పష్టం చేశారు.

# పార్లమెంట్ బరిలో రాష్ట్రీయ మనవ్ పార్టీ - 8 మంది అభ్యర్థులకు బీఫామ్స్ అందజేత



సోమాజిగూడ/మేజర్ న్యూస్:పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రం నుండి పోటీ చేస్తున్న 8మంది అభ్యర్థులకు ఆదివారం సోమాజిగూడలోని రాష్ట్రీయ మానవ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పౌల్ సత్యనదన్ డేవిడ్ ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు యోగేష్ శెట్టి ,జాతీయ కార్యదర్శి మొహ్మద్ నిజాముద్దీన్ చేతులమీదుగా బి ఫామ్స్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పౌల్ డేవిడ్ తో కలిసి ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు యోగేష్ శెట్టి మాట్లాడుతూ దేశంలో ఉన్న చాలా రాజకీయ పార్టీలు డబ్బు ఉన్నవారికి ప్రాధాన్యత కల్పిస్తూ టికెట్లు అమ్ముకోవడం జరుగుతుంది కానీ ఒక్క రాష్ట్రీయ మానవ్ పార్టీ మాత్రమే పేదవారి అభివృఎద్ధి కోసం అహర్నిశలు కృఎషి చేస్తోందని అన్నారు. పార్టీలో కష్టపడి పనిచేసే పేదవారికే టిక్కెట్ ఇచ్చి వారి అభివృఎధి కోసం తోడ్పడుతుంది అని పోటీ చేస్తున్న వారి వివరాలు ప్రకటించారు. అదిలాబాద్ నుండి వెంకట్ రావు, పెద్ద పల్లి-చందు, వరంగల్-నరసయ్య,కరీంనగర్- బాయర్ శ్రీనివాస్, నిజామాబాద్- బోయిగిర్ పోషం, ఖమ్మం-గుంపల రాజేందర్,బొనగిరి-జునగద్ రాజు కుమార్,మల్కాజిగిరి-గీత సింధు, మొత్తం 8 మందికి బి ఫాంలు అందజేశారు. తెలంగాణలో రాష్ట్రీయ మానవ్ పార్టీ నుండి పోటీచేస్తున్న వారికి ఓటు వేసి బారి మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.

# బొటానికల్ గార్డెన్స్‌లో కె.వి.ఆర్ సందడి



హైదరాబాద్ మేజర్ న్యూస్ : చేవెళ్ల బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి వినూత్న రీతిలో ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఆదివారం అయినా శేరిలింగంపల్లిలోని బొటానికల్ గార్డెన్స్లో సందడి చేశారు. ఉదయం వాకర్స్ తో కలిసి వాకింగ్ చేశారు. స్థానిక యువకులతో కలిసి విన్యాసాలు చేశారు. కరాటే నేర్చుకుంటున్న చిన్నారులతో కలిసి ఆటలాడారు. ఈ సందర్భంగా బొటానికల్ గార్డెన్స్ లోని వర్కర్స్ తో ముచ్చటించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి దేశ హితం కోసం నరేంద్ర మోడీ చేపట్టిన సాహసోపేతమైన నిర్ణయాలను వివరించారు. ధర్మ పరిరక్షణ కోసం నరేంద్ర మోడీ మరోసారి ప్రధాని చేయాలని కోరారు. మే 13న స్వచ్ఛందంగా తరలివచ్చి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కొండా విశ్వేశ్వర్ రెడ్డి కోరారు. పట్టణ ప్రాంతాల్లో పోలింగ్ శాతం తక్కువగా నమోదు కావడంపై ఆయన వారికి అవగాహన కల్పించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డి వెంట శేరిలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే రవికుమార్ యాదవ్, స్థానిక బిజెపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## ఎన్జీఓస్ కాలనీ శాఖా గ్రంథాలయానికి పుస్తకాల అందజేత



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురం ఎన్జీఓస్‌కాలనీలోని శాఖా గ్రంథాలయానికి పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను అందజేశారు. వెటర్నరీ యూనివర్శిటీ రిటైర్డ్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి పి. దేవేంద్రరావు ఆయన తల్లిదండ్రులు పి. శ్రీరాములు తులసిరత్నం ల జ్ఞాపకార్ధం శనివారం పుస్తకాలను గ్రంథాలయానికి పంపిణీ చేశారని గ్రంథ పాలకురాలు ఎన్. పద్మ తెలిపారు. ఈ పుస్తకాలు పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ రిటైర్డ్ అధికారి పి.వి.వి సత్యనారాయణ, పంపన వెంకటేశ్వర్‌రావు, చింతపల్లి ప్రసాద్, పుండరీకాక్షుడు, తెలంగాణ గ్రూప్ - 1 అధికారుల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీ నూతనకంటి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఇద్దరం కలిస్తే ... బిజెపి ఓటమి ఖాయం

- రాష్ట్రంలో మతోన్మాద,ఫాసిస్టు, - నియంతృత్వ బిజెపిని ఓడిద్దాం...

-సిపిఐ, ఆప్ పార్టీ సారథుల భేటీలో తీర్మానం



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ నేతృఎత్వం లో, ఆ పార్టీ మహిళా వింగ్ ప్రధాన కార్యదర్శి యమునా గౌడ్,యువజన విభాగం అద్యక్షులు విజయ్ మల్లంగి, సోషల్ మీడియా భాద్యులు మహమ్మద్ సోహల్ లు ఆదివారం భారత కమ్యునిస్టు పార్టీ తెలంగాణా కార్యదర్శి , ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు ను హిమాయత్ నగర్ లోని రాష్ట్ర కార్యాలయం, మక్దూం భవన్ లో భేటి అయ్యారు. ప్రస్తుతం దేశం లో వున్న రాజకీయాలపై చర్చించారు. ఇరు పార్టీ ల నాయకత్వం రాష్ట్రం లో బిజెపి ని ఓడించాలని, అందుకై ఇండియా అలయన్స్ లోని అన్ని పార్టీల ను ఒకే వేదికపైకి రావాలని ఆకాంక్షించారు. రాబోయే పార్లమెంటు ఎన్నికలలో మతోన్మాద పార్టీ లను మట్టి కరిపించాలని అందుకై, విద్యార్థి, యువజన, మహిళా, కార్మిక రైతాంగ,సంఘాలతో సమావేశాలను సదస్సు లను ఏర్పాటు చేసి ప్రజలను చైతన్యవంతులను చేయాలనీ పిలువు ఇచ్చారు. ప్రపంచం లోనే అతిపెద్ద కుంభకోణం ఎలక్టోరల్ బాండ్లు అని, సుప్రీంకోర్టు కల్పించుకొని ఎలక్టోరల్ బాండ్లు పెద్ద అవినీతి అని బయట పెట్టిన విషయాన్ని ప్రజలకు తెలియ చెప్పాలని ప్రకటించారు. పోరాటున మరొక సారి బిజెపి గెలిస్తే ఈ దేశం లో ప్రజాస్వామ్యం పాతి పెట్టబడుతుందని, రాబోయే ఎన్నికలలో బిజేపి, ఏం ఐ ఎం లను ఓడించాలని పిలువు నిచ్చారు.

# బటర్ మిల్క్, దుస్తులు పంపిణీ



హైదరాబాద్, మేజర్ న్యూస్: మండుతున్నవేసవిలో అనేక ఇబ్బందులను ఎదు ర్కొంటూ విధులు నిర్వ హిస్తున్న ఆర్ టి సి డ్రైవర్లు, కండక్టర్లు, పాద చారులు, వాహన దారు లకు, బట్టర్ మిల్క్, బిస్కెట్స్ అందించి, రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరా శ్రయులకు దుస్తులు, బట్టర్ మిల్క్ , బిస్కెట్ ప్యాకెట్స్ అందించాము. ఈ కార్యక్రమములో స్కై ఫౌండేషన్ ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం మొదలగు వాళ్ళు పాల్గొన్నారు.

# రంజిత్ రెడ్డికి గజమాలతో సత్కరించి స్వాగతం పలికిన అనిల్ రెడ్డి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి శేరిలింగంపల్లి ఇన్చార్జి జగదీశ్వర్ గౌడ్,ఆల్విన్ కాలని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ లతో కలిసి తీసిన భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆల్విన్ కాలని డివిజన్ ఫేస్ 2 ,లాస్ట్ బస్టాప్ వద్ద, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అనిల్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపి అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి కి స్వాగతం పలుకుతూ పటాసులు పేల్చి భారీ గజమాలతో సత్కరించి స్వాగత పలికారు. అనంతరం భారీ బైక్ ర్యాలీలో పాల్గొని ఎన్నికల ప్రచారం లో ఎమ్ పి రంజిత్ రెడ్డి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనిల్ రెడ్డి అభిమానులు ,శ్రేయోభిలాషులు, కాంగ్రెస్ నాయకులు ,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# థాంక్యూ సార్....

**పెట్రోలింగ్ వాహనంలో విద్యార్థినిని తీసుకెళ్లి పరీక్ష రాసిన నారాయణగూడ ఇన్స్పెక్టర్**



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : నల్గొండ జిల్లా నార్కెట్పల్లికి చెందిన వైష్ణవి కి అంబర్పేటలోని పటేల్ నగర్ వద్ద ఉన్న గవర్నమెంట్ బాయ్స్ హై స్కూల్ లో టీఎస్ఆర్జేసీ పరీక్ష సెంటర్ పడింది. దీంతో వాళ్ళ అమ్మమ్మతో కలిసి ఆటోలో సెంటర్కు బయలు దేరగా, ఆటోడ్రైవర్ తప్పిదంతో నారాయణగూడ లోని విటల్వాడీలో ఉన్న గురు నానక్ హై స్కూలుకు ఉదయం 9 : 45 గంటల కు తీసుకొచ్చాడు. హాల్ టికెట్ మీద ఉన్న సెంటర్ కాకపోవడంతో, వైష్ణవి ఆందోళనతో దిక్కుతోచని స్థితిలో పడిపోయి ఏడుస్తుంది. ఇదే సమయంలో ఆ సెంటర్ వద్ద కు పెట్రోలింగ్ నిమిత్తం నారాయణగూడ ఇన్స్పెక్టర్ యు.చంద్రశేఖర్ చేరుకున్నాడు. ఆందోళన చెందుతున్న విద్యార్థిని గమనించి ఆరా తీయగా.. విషయం తెలిసింది. పరీక్షకు కేవలం 15 నిమిషాల సమయం మాత్రమే ఉండటంతో, మరో ఆలోచన చేయకుండా ఇన్స్పెక్టర్ పాపను పోలీస్ పెట్రోలింగ్ వాహనంలో తీసుకొని అంబర్పేటలోని ఎగ్జామ్స్ సెంటర్ కు రెండు నిమిషాల ముందే చేర్చాడు. విద్యార్థిని ఆనందంగా పరీక్ష రాసి, తన అమ్మమ్మతో కలిసి ఇన్స్పెక్టర్కు ఫోన్ చేసి కృఎతజ్ఞతలు తెలిపి, సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ మీడియాతో మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి పరీక్ష ఏదైనా సెంటర్ కు పది నిమి షాలు ముందే చేరుకునేలా ప్లాన్ చేసుకుంటే... ఇబ్బందులు ఉండవని విజ్ఞప్తి చేశారు.

## బీజేపీ నామినేషన్ సన్నాహక సమావేశంను విజయవంతం చేయండి

### జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి



నల్లగొండ టౌన్, మేజర్‌న్యూస్ : బిజెపి జిల్లా కార్యాలయంలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి మాట్లాడుతూ సోమవారం పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి నామినేషన్ దాఖలు చేయనున్నారు భారీ ర్యాలీతో 30 వేల మంది కార్యకర్తలు నాయకులతో పెద్ద ఎత్తున నల్లగొండ నగరం మొత్తం ర్యాలీతో రోడ్ షో నిర్వహించుకుంటూ నామినేషన్ దాఖలు చేయనున్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా కేంద్ర మంత్రివర్యులు కిరణ్ రిజీజు, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి విచ్చేయుచున్నారు కావున ఇట్టి నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి నాయకులకు కార్యకర్తలకు శ్రేయోభిలాషులకు హిందూ బంధువులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ గడ్డమీద ఆశయ జెండా ఎగరవడం ఖాయం ఇది నేను అంటున్న మాట కాదు ఎవరిని కదిలించిన ఏ ఒక్క కార్యకర్తను కదిలించిన ఏ ఒక్క నల్లగొండ పార్లమెంట్ ప్రజలను అడిగిన ఇదే మాట నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులకు ఢిల్లీలో నరేంద్ర మోడీ నల్లగొండలో శానంపూడి సైదిరెడ్డి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తామని కోడై  కూస్తున్నారు. కావున రేపు జరగబోయే ఈ నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పేరుపేరునా కోరుకుంటున్నానని తెలియజేశారు. నల్లగొండ పార్లమెంట్ ప్రబారి చాడ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ సన్నాహక సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు ఈ 20 రోజులు మనకు ఎంతో ముఖ్యమైన రోజులు ప్రతి కార్యకర్త ప్రతి బూతు అధ్యక్షుడు ప్రతి నాయకుడు నేనే అభ్యర్థి నేనే నరేంద్ర మోడీని అని అనుకుని ప్రతి ఒక్క ఓటరుని కలిసి నరేంద్ర మోడీ గారు దేశ అభివృద్ధి కొరకు పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన చారిత్రాత్మకమైన పథకాలను నిర్ణయాలను బూతు స్థాయి లో ప్రచారం చేసి నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించడమే లక్ష్యంగా యుద్ధం లాగ పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంత రెడ్డి శ్రీదేవి రెడ్డి, పార్లమెంటు కన్వీనర్ బండారు ప్రసాద్, పోతేపాక సాంబయ్య పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి జిల్లా ఉపాధ్యక్షుడు మిర్యాల వెంకటేశం జిల్లా కోశాధికారి ఫకీరు మోహన్ రెడ్డి కార్యదర్శి కంచర్ల విద్యాసాగర్ రెడ్డి అసెంబ్లీ కన్వీనర్ దాయం భూపాల్ రెడ్డి కౌన్సిలర్లు దాసరి సాయి గుర్రం వెంకటేశ్వర్లు, నల్గొండ పట్టణ అధ్యక్షుడు కంకణాల నాగిరెడ్డి నల్గొండ మండల అధ్యక్షుడు బొగరీ అనిల్ కుమార్ తిప్పర్తి మండల అధ్యక్షుడు పల్లె ప్రకాష్, కనగల్ మండల అధ్యక్షుడు పులకరం బిక్షం,గడ్డం మహేష్ జిల్లా అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రెవల్లి కాశమ్మ యువ మోర్చ జిల్లా అధ్యక్షుడు వంగూరు రాఖి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఏలాంటి కోచింగ్ లేకుండా సర్వేల్ గురుకులానికి ఎంపిక



దామరచర్ల మేజర్ న్యూస్ః దామరచర్ల మండలం కొండ్రపోల్ గ్రామ పంచాయతీ వాసి అయిన ఆదిమల్ల సైదులు కుమారుడు ఆదిమల్ల పార్థసారథి కొండ్రపోల్ గవర్నమెంట్ ప్రైమరీ చిన్న బడి స్కూలులో చదువుతూ ఎలాంటి కోచింగ్ లేకుండా తెలంగాణ గురుకుల ఎగ్జామ్స్‌లో 89/100 మార్కులతో సర్వేల్ గురుకులానికి ఎంపిక కావడం జరిగిందని ఆ స్కూల్ హెడ్ మాస్టర్ దిరివత్ శ్రీను నాయక్ తెలిపారు. గ్రామ యువకులు, తండ్రి ఆదిమల్ల సైదులు అభినందించారు.

## బిజెపితోనే దేశ సమగ్రాభివృద్ధి సాధ్యం

### భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్

### బిజెపిలో భారీగా చేరికలు





భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : దేశ సమగ్ర అభివృద్ధి బిజెపితోనే సాధ్యం అవుతుందని భువనగిరి బిజెపి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. ఆదివారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కర్నాటి కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిజెపి పాలనలో దేశము, రాష్ట్రము సుభిక్షంగా ఉందని అన్నారు. మోడీ పాలనలో దేశం అభివృద్ధి పథంలో నడుస్తుందని బిజెపికి పట్టం కట్టడానికి ప్రజలు సుమకంగా ఉన్నారని భీమా వ్యక్తం చేశారు. భువనగిరి నియోజకవర్గ పార్లమెంట్ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని, తనను ఆశీర్వదించి భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని శివారెడ్డి గ్రామానికి చెందిన పలువురు నాయకులు వివిధ పార్టీల నుండి వారి సమక్షంలో బిజెపిలోకి చేరారు. పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు దామోదర్ రెడ్డి ,లచ్చిరెడ్డి, మొద్దు ప్రశాంత్ రెడ్డి,గంగిరెడ్డి సందీప్ రెడ్డి,మేకల జంగారెడ్డి,చిలుముల వెంకట్ రెడ్డి,ముడుపోరి జంగారెడ్డి,ముడుపోరి రాజా రామ్ రెడ్డి, వారాల కొండల్ రెడ్డి,మొద్దు బస్వా రెడ్డి,మొద్దు రామ్ రెడ్డి,మొద్దు సత్తిరెడ్డి, చిలుముల శేఖర్ రెడ్డి,వారాల మల్లారెడ్డి,పాటి శ్రీనివాస్ రెడ్డి,మేకల కరుణాకర్ రెడ్డి, సెక్త శ్రీను,పీసర్ల మల్లారెడ్డి,వారాల రాజిరెడ్డి,బొక్క నర్సిరెడ్డి, బాబు చారి, మేకల రామకృష్ణారెడ్డి, బొడ్డు జనార్ధన్, దేవేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం,బిజెపి కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, జిల్లా కార్యదర్శి శివకుమార్, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, జిల్లా కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు మేకల చొక్కా రెడ్డి, మండల, పట్టణ శాఖ అధ్యక్షులు గుండ్ల రాజు యాదవ్, డబ్బికార్ సాహెష్, ప్రధాన కార్యదర్శులు బైరు వెంకటేష్ గౌడ్, నాయకులు గంజి బసవలింగం, పల్లెకాడి బసవయ్య, నోముల గణేష్, బండిరాల సుశీల, చేరాల లింగయ్య, తండ రమేష్, సైదగాని స్వామి తదితరులు పాల్గొన్నారు.

### గురుకుల ప్రవేశ పరీక్షలో

## మొలకచర్ల గవర్నమెంట్ విద్యార్థులు ప్రతిభ

### ప్రధానోపాధ్యాయులు వడిత్య వెంకట్రామ్ నాయక్

అడవిదేవులపల్లి మేజర్ న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో 5వ తరగతిలో ప్రవేశానికి నిర్వహించిన ప్రవేశపరీక్షల్లో ప్రాథమికోన్నత పాఠశాల మొలకచర్ల విద్యార్థిని, విద్యార్థులు 10 మంది పరీక్షకు హాజరైతే 8 మంది విద్యార్థులు మొదటి జాబితాలో సెలక్ట్ కావడం ఎంతో సంతోషకర  విషయం అని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వ డిత్య వెంకట్రామ్ నాయక్ అన్నారు. గత సంవత్సరంలో కూడా నాలుగు జాబితాలలో 10 మంది విద్యార్థిని విద్యార్థులు సీట్లు పొందారని తెలి



పారు. మా ఉపాధ్యాయుల కృషి ఫలితంగా విద్యార్థులకు గురుకులంలో ప్రవేశాలు లభించటం, నాణ్యమైన విద్యను అందిస్తున్నామని చెప్పుకోవడానికి నిదర్శనం అని చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందానికి , గురుకుల పాఠశాల ప్రవేశానికి సెలక్ట్ కాబడిని విద్యార్థిని విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ రేణుక అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండల పరిధిలోని కొరివేని గూడెం గ్రామపంచాయతీకి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పసునూరు కిరణ్ రెడ్డి ఆహ్వాన మేరకు శ్రీ శ్రీ శ్రీ లక్ష్మి రేణుక అమ్మవారిని దర్శించుకున్న నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, హాలియా మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, దేప తిరుపతి రెడ్డి, కుందూరు రాజేందర్ రెడ్డి, కలసాని చంద్రశేఖర్, మేరెడ్డి వెంకట నరసింహారెడ్డి, వెంకట రమణారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మారుపాక నరసింహ, కొంగరి రమణయ్య, పేర్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## భక్తితో వేడుకుంటే వరాలందించే దుగ్గిదేవమ్మ తల్లి



నేరేడుచర్ల మేజర్ న్యూస్ః మండల కో ం ద్ర ం లో ని జాలనదిన్నేలో వెలిసిన వందల సంవత్సరాల చరిత్ర కలిగిన గంగాదేవమ్మ తల్లిని దర్శించుకున్న స్థానిక ఎస్సై రవీందర్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ ఈ తల్లిని ఆచరించడానికి ఏ నిష్టలు, నియమాలు, ముడుపులు అవసరం లేదు. నిశ్చలమైన భక్తి, ఏకాగ్రత ఉంటే చాలు. ఎన్నో ఏళ్ల చరిత్ర గల ఈ అమ్మవారిని గ్రామస్తులు గుర్తించి పూజలు అందిస్తున్న గ్రామస్తులకు కృతజ్ఞత తెలుపగలరు. అలాగే దాతల సహాయంతో మరితం అభివృద్ధి చెందుతుంది చెందాలని వారు చెప్పడం జరిగింది. ఈ దేవతను పూజించడం వలన కృపాకటాక్షలు కలిగి ఐశ్వర్యం సిద్ధిస్తుంది. సకల శుభాలు కలుగుతాయి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తక్కల నాగార్జున పెద్ద గొల్ల గుండబోయిన భాస్కర్ కోటయ్య సందీప్ లింగరాజు యాదవ సోదరులు భక్త మహాశయులు పాల్గొన్నారు.

